# Hi TEACHER

## WELCOME TO YOU!

**Hero Teacher Concept** కోసం QR Code ను Scan చేసి దీనిని చదువుతున్న మీరు నిజంగా అభినందనీయులు!

ఈ Concept Very Simple and very Powerful. అందరికి తెలిసినదే! అందరూ అర్థం చేసుకోగలిగేదే!

ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వ్యవస్థలకు అతీతంగా 'ప్రతి ఒక్క టీచర్' చేయగలిగేదే.

## HERO TEACHER అంటే ఎవరు?

'మనం విద్యార్థులు'గా చదువుకునే రోజులలో KG నుండి PG వరకు మనకు పాఠాలు చెప్పిన వందలాది టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుందాం! అందులో 'కొద్దిమంది టీచర్లు' మాత్రమే మనల్ని 'మంచిగా ప్రభావితం' చేసారు. ఆ కొద్దిమందిలో 'అతికొద్దిమంది' మాత్రమే మన కోసం 'నిజంగా, నిజాయితీగా' శ్రమించారు. వారే మన 'హీరో టీచర్లు'.

వారికి Teaching అనేది ఒక Passion, ఒక బాధ్యత. సిలబస్‌ను పూర్తి చేయడం కోసం హడావుడిగా, మొక్కుబడిగా పాఠాలు చెప్పడం కంటే కూడా ప్రతి పాఠాన్ని మనకు అర్థమయ్యేలా నేర్పించడం కోసం వారు తపించేవారు. దాని కోసం వారు ఎన్నో ప్రయోగాలు చేసారు, ఎంతో శ్రమించారు, ఎన్నో త్యాగాలు చేసారు. తోటివారి సూటిపోటి మాటలను పట్టించుకోలేదు. విద్యా వ్యవస్థలోని లోపాలపై నిందలు వేసి తప్పించుకోవాలని చూడలేదు. సినిమాలలో హీరో అన్యాయానికి, అధర్మానికి, అహంకారానికి వ్యతిరేకంగా ఎలా ఒంటరి పోరాటం చేస్తాడో అలాగే మన 'హీరో టీచర్లు' మన కోసం మన విద్యావ్యవస్థలోని లోపాలకు ఎదురొడ్డి పోరాడారు. విద్యావ్యవస్థలోని మంచిని, సానుకూలతలను గ్రహిస్తూ...... నిరంతరం నిజాయితీగల ప్రయత్నాలతో ముందుకు కొనసాగితే....... కచ్చితంగా మనలో నుండి అనేకమంది **హీరో టీచర్లు** తయారవుతారు. తద్వారా అద్భుతమైన ' రత్నాల్లాంటి భావిభారత పౌరులను ' మనం స్వయంగా 'మన చేతుల మీదుగా' తీర్చిదిద్దిన వారమవుతాం.

## TIPS TO BECOME HERO TEACHERS

1) **తొలి రోజుల ఉత్సాహం:** ఉద్యోగంలో చేరిన తొలి రోజులలో ఏదో సాధించాలనే తాపత్రయంతో, ఎంత ఉత్సాహంగా, ఎంత నిజాయితీగా, ఎంత కష్టపడుతూ పని చేసామో గుర్తుకు తెచ్చుకొందాం!

2) **మన 'హీరో టీచర్లే' మనకు స్ఫూర్తిగా :** మనకు అద్భుతంగా పాఠాలు చెప్పి, మనల్ని మంచిగా ప్రభావితం చేసిన మన 'హీరో టీచర్లే' మనకు స్ఫూర్తిగా ..... మనం కూడా మన విద్యార్థులలో **మంచి హీరోటీచర్లుగా** గుర్తింపు తెచ్చుకోవాలనే లక్ష్యంతో పాఠాలు చెబుదాం!

3) **ఎవరిదిపై చేయి? వ్యవస్థదా?మనదా?:** ఏ వ్యవస్థలోనైనా, ఏ కాలంలోనైనా నిజాయితీగా, నిబద్ధతతో కష్టపడేవారిని సూటిపోటి మాటలతో, గుచ్చిగుచ్చి గాయపరిచే వారెందరో ఉంటారు . అటువంటి వారి మాటలకు చూపులకు లొంగకుండా, వారిని పట్టించుకోకుండా, నిజాయితీగా నిర్భయంగా మనకు పాఠాలు అద్భుతంగా చెప్పినవారే మన 'హీరో టీచర్లు'.అటువంటి 'హీరో టీచర్ల'నే మనమందరం ఇష్టపడ్డాం, గౌరవించాం. మనకి పాఠాలు చెప్పిన మన 'హీరో టీచర్లు' అందరూ ఆనాటి విద్యావ్యవస్థలోని ప్రతిబంధకాలకు ఎదురొడ్డి నిలిచినవారే, నిలబడి పోరాడినవారే, పోరాడి గెలిచినవారే. మన ప్రస్తుత సామాజిక ఒరవడితోపాటు మనం కొట్టుకుపోదామా? వ్యవస్థకి లొంగిపోదామా? లేక ఎదురొడ్డుదామా?

4) **జీవితకాలపు జ్ఞాపకం:** మన 'హీరో టీచర్లను' మనం ఎలాగైతే జీవితకాలంపాటు గొప్పగా గుర్తుంచుకుంటున్నామో...... అలానే మనల్ని కూడా మన విద్యార్థులు 'హీరో టీచర్లుగా జీవితకాలంపాటు గుర్తుంచుకునేలా' మనం కృషి చేద్దాం.

5) **అద్భుతమార్పు ఎలా?:** 'హీరో టీచర్లు'గా మారాలనుకునే వారు ముందుగా 'ఒకరోజు' అత్యంత అద్భుతంగా పాఠాలు చెప్పి చూడండి. ఆ ఒక్క రోజులో 'మీలో, మీ పిల్లలలో పెరిగిన ఉత్సాహాన్ని' గమనించండి. అలా 'ఒక రోజును ఒక వారంగా' మార్చండి. తరువాత 'ఒక వారాన్ని ఒక నెలగా' మార్చండి. ఇలా కొద్ది కాలం చేసి చూడండి! మీ స్కూల్‌లో జరిగే ఒక 'మహా అద్భుత మార్పు'నకు మీరే సాక్ష్యంగా నిలుస్తారు.

**అభినందనలతో.....**

Sri Publishers, Star College, Sun Star School